



# ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు క్యాంపు

## హాజరైన 120 మంది వికలాంగులు

## 46 మందికి ఉపకరణములు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకున్న జిల్లా అధికారులు

**కావలి రూరల్-పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆలూరి కొండమ్మ, అధ్యక్షతన ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని వికలాంగులకు క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నుండి డిజేబుల్ వెల్ఫేర్ సూపర్నెంట్ బి.సంధ్యారాణి, అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ అయిబ్, మిశ్రమ ప్రాంతీయ కేంద్రం వెంకటాచలం నుండి జి.రామాంజులు సమన్వయ కర్త స్తుతిలికా, ప్రోస్టెటిస్ట్ & ఆర్థోటిస్ట్, డిస్టిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ బి.దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.రామాంజులు మాట్లాడుతూ కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో వికలాంగులకు ఈ క్యాంపు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కావలి మండల పరిధిలో వికలాంగులు ఎవరైతే ఏ సమస్యలతో అయితే బాధపడుతున్నారో వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన పరికరాలను అందజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ఈ పరికరాలు అందజేయడం జరుగుతాయన్నారు. ఈ స్కీమ్ 2016 సంవత్సరంలో నెల్లూరులో స్థాపించడం జరిగిందన్నారు. తర్వాత 2019లో వెంకటాచలం దగ్గర కొత్త బిల్డింగు ఏర్పాటు చేసి అక్కడ అన్ని సదుపాయాలతో సదుపాయాలతో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో చాలా సర్వీసులు జరుగుతాయని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ సర్వీస్‌పై ప్రతి మండలానికి ఒక రోజు వెళ్లి అక్కడ వికలాంగులకు క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అందులో భాగంగానే కావలి మండలంలో ఈ క్యాంపు నిర్వహించామన్నారు. ఈ క్యాంపుకి 120 మంది వికలాంగులు హాజరయ్యారని వారిలో 46 మందికి ఉపకరణములు తప్పనిసరిగా అవసరం అయినందువలన వారి పేర్లను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. సదరు లబ్ధిదారులకు ప్రకటించిన తేదీలో వారికి సంబంధించిన అవసరమైన ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం ఏవో తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# కె.వి.వి.ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిట్స్ విజయవంతం



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన రెడ్ క్రాస్ భవన్‌లో ఉత్తేజ ఉత్సాహాలతో కొనసాగుతున్న జాతీయ సైన్స్ దినోత్సవ పోటీలలో భాగంగా గురువారం వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఎగ్జిబిట్స్ విజయవంతమైంది. ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ నుండి 26 తేదీ వరకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, సందేశాత్మక పాటలు, వ్యక్తిగత, బృంద నృత్య పోటీలు జరిగాయి. గురువారం ఉదయం వైజ్ఞానిక ప్రదర్శనల పోటీలకు వర్కింగ్ మోడల్స్‌ను 6, 7 తరగతులు జూనియర్స్ విభాగంలో, 8, 9, 10 తరగతులు సీనియర్స్ విభాగంలో నిర్వహించారు. చీనాబ్ బ్రిడ్జి, సోలార్ కారు, చంద్రయాన్-3, ఫోటో సింథసిస్- కిరణజన్య సంయోగక్రియ, సేవ్ ఎర్త్-సేవ్ లైఫ్ వంటి అంశాలపై 26 స్కూల్స్ నుండి 32 ప్రదర్శనలు పోటీకి వచ్చాయి. ఈ ప్రదర్శనలకు న్యాయనిర్ణేతలుగా వైద్యులు డా.టి.రమ్య తరువాయి 4లో..

# టైలర్స్ డేను జయప్రదం చేయండి

## కావలి టైలర్ అసోసియేషన్ నాయకులు



**కావలి పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** ఫిబ్రవరి 28 టైలర్స్ డే సందర్భంగా కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా జరుపుతున్నామని ఈ కార్యక్రమాన్ని కావలి పట్టణంలో ఉన్నటువంటి టైలర్లు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కావలి టైలర్ అసోసియేషన్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్ నందు కావలి టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యం.రమేష్, సెక్రటరీ షేక్ రెహమాన్ ట్రెజరర్ పి వేణు సలహాదారులు షేక్ రఫీ మాట్లాడుతూ కావలి టైలర్స్ అసోసియేషన్ ఏర్పడి 32 సంవత్సరాలు అయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి ఏవీఎస్ కళ్యాణ్ మండపం వరకు జరుగునని అనంతరం టైలర్స్ డే సభ జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ కావలి ఇంచార్జ్ అలహరి సుధాకర్ పాల్గొంటారన్నారు. ఉన్నతాధికారులు ఆర్డిఓ వంశీకృష్ణ, డిఎస్పి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, పాల్గొంటారని తెలిపారు. టైలర్స్ వృత్తిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం టైలర్స్‌కు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌కు ఇచ్చే యూనిఫాంలను కూడా రెడీమేడ్స్ కంపెనీస్‌కు ఇవ్వకుండా మాలాంటి టైలర్స్‌కి ఇస్తే జీవనోపాధిని కలిగించినట్లు అవుతుందన్నారు. టైలర్ వృత్తిలో ఉండే వాళ్లందరూ కూడా పేదవారేనని మా అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి టైలర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. టైలర్స్ అసోసియేషన్‌కు కమ్యూనిటీ భవనాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. టైలర్స్ వృత్తిలో చిన్న వయసులోనే మోకాళ్ల నొప్పులు, కంటి వ్యాధులు వస్తున్నాయని మాకు 45 ఏళ్ళకే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ సభ్యులు అల్తాఫ్, రెహమాన్, రసూల్, జమీర్, లక్ష్మయ్య, బద్రీనాథ్, సిరాజ్, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్‌లో పేదలకు అందని వైద్యం

## - తెలుగుదేశం పార్టీ నాయకుడు గుండ్లపల్లి ఆవేదన




**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** కావలి ఏరియా వైద్యశాలలో పేదలకు వైద్యం అందటం లేదని పర్యవేక్షించాల్సిన కమిటీ సభ్యులు చూస్తూ ఉంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గుండ్లపల్లి మురళి యాదవ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం పేదలకి మెరుగైన వైద్యం అందించాలని కృషి చేస్తుంటే, అలానే కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి కూడా పేదలకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా ఏరియా హాస్పిటల్‌లో పేదలకు వైద్యం అందటం లేదన్నారు. బుధవారం రోజున నాకు ఆరోగ్యం బాగోలేక ఎమర్జెన్సీగా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లాల్సి వెళ్లానని అక్కడ సెక్యూరిటీ సిబ్బంది నా పట్ల దురుసుగా ప్రవర్తించి నాతో వాదనకు దిగారని తెలిపారు. దీంతో నాకు బీపీ కూడా 200 వరకు పెరిగిందని అన్నారు. బాగోలేక హాస్పిటల్ కి వెళితే అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా అక్కడ చూస్తూ ఉన్నారే కానీ వారు కూడా సెక్యూరిటీ వారిని మందలించలేదన్నారు. అలానే డాక్టర్లు కూడా తూతూ మంత్రంగా వైద్యం అందిస్తున్నారని ఎమర్జెన్సీగా బాగా లేకపోయినా టాబ్లెట్లు ఇచ్చేందుకు కూడా మీరు అక్కడికి వెళ్ళండి, ఇక్కడికి వెళ్ళండి అంటూ తిప్పుతున్నారన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కానీ ఆయన ఆశయాలకు ప్రభుత్వ హాస్పిటల్ లో కమిటీ సభ్యులు తూట్లు పొడుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నాకు జరిగిన అవమానాన్ని, మాకు అందని వైద్యం గురించి కంప్లైంట్ బుక్ లో కంప్లైంట్ చేస్తానన్నా నీకు దిక్కున వారికి చెప్పుకోమని కంప్లైంట్ బుక్ ఇవ్వరని అక్కడ సిబ్బంది తెలిపారని అన్నారు. చదువుకున్న మాలాంటి వారికే అలా జరుగుతుంటే పేదల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇక్కడ జరుగుతున్న విషయాలను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఇప్పటికైనా హాస్పిటల్ కి వచ్చే పేదల పట్ల వైద్యులు, సిబ్బంది సేవా భావంతో పనిచేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# కొనకనమిట్ల పొలిస్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్





**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌నీ జిల్లా ఎస్పీ దామోదర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలలో భాగంగా మార్కాపురం నుండి ఒంగోలు వెళున్న క్రమంలో పోలీస్ స్టేషన్‌నీ సందర్శించినట్లు స్టేషన్ సిబ్బంది తెలియచేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను కలయ తిరిగి విధులలో ఉన్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ రాఘవేంద్ర, కొనకనమిట్ల ఏఎస్ఐ భాష,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. త్వరలోనే కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌నీ మళ్ళీ సందర్శిస్తానని ఎస్పీ దామోదర్ తెలియచేసినట్లు సమాచారం.

## దేవిరెడ్డి శారద 8వ వర్ధంతి సందర్భంగా

# రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

## డి.ఎస్.ఆర్.ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే








**అల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని ఇందుపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్టులో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవిరెడ్డి శారద ఎనిమిదోవ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహాకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చారిటబుల్ ట్రస్టు సేవలు అందిస్తున్న ఉచిత వైద్య శాలను, విద్యా తరగతులు, కళ్యాణ మండపంను ఆయన పరిశీలించారు. అనంతరం ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి డిఎస్ఆర్ ట్రస్ట్ గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత కుటుంబ సభ్యులు అన్నదమ్ముల గురించి పట్టించుకోని ఈ రోజుల్లో పేద ప్రజల బాధలను, కష్టాలను, వారి యొక్క అవసరాన్ని ఆలోచిస్తూ విద్య, వైద్యపరంగా చదువుకున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్, అతి తక్కువ ఖర్చులో పేదవారు వివాహాలు చేసుకొనుటకు కళ్యాణ మండపం కట్టి సేవలందించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. అలాంటి ఆలోచన ఉన్న దేవిరెడ్డి సుధాకర్ రెడ్డికి భార్య అయిన క్రీస్తు శేషులు దేవిరెడ్డి శారదమ్మ చాలా గొప్ప వారిని ఆమె పేరు మీద ఈ ట్రస్ట్‌ను నడపడం గొప్ప విషయం అన్నారు. తదుపరి ఎసిఎస్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నెల్లూరు వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో అల్లూరు పరిసర ప్రాంతాల నుండి 75 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో నెల్లూరు డిఎం అండ్ హెచ్ఓ డా.వి.సుజాత, డా.కట్టా వెంకటేశ్వర్లు, డా.ఆర్.నవీన్, డా.కే.సింధుజ, దేవిరెడ్డి శారదా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ శ్రీ దేవిరెడ్డి దశరద రామిరెడ్డి, ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ జెట్టి రమేష్, ప్రిన్సిపాల్ శ్రీలతా చౌదరి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంచార్జి బండ్ల రామచంద్రారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మేడ కృష్ణారెడ్డి, కల్లగుంట మధుబాబు నాయుడు, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, బుర్ర శ్రీధర్ రెడ్డి, తిరివీది ప్రసాద్, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ గ్రామర్ టాలెంట్ టెస్ట్ విజేతలకు

# బహుమతులు ప్రధానం



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల నందు వివిధ పాఠశాలలలోని 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఇంగ్లీష్ గ్రామర్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కావలి ఏరియా హాస్పిటల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కర్ణాటి రోహిత్, అధ్యక్షులు గ వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాష, గౌరవ అతిధులుగ విశ్వశాంతి కరెస్పాండంట్ డి.వి.రమణయ్య, విశ్రాంత ఉపతాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, విశ్రాంత ఉపాధ్యాయులు రఘునందనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అనుసంధాన భాష గ ఇంగ్లీష్ చక్కగా మాట్లాడాలి అంటే ఇంగ్లీష్ వ్యాకరణాన్ని అభ్యశించి పదముల ప్రయోగాన్ని సాధన చేయాలన్నారు. ఈనేపథ్యంలో ప్రసాద్ రావు వారి శ్రీమతి స్వర్గీయ రత్నమ్మ పేరు మీద వ్యయప్రయాసలతో, ఆంగ్లము గణిత శాస్త్రం లలో విద్యార్థులకు టెస్ట్ లు నిర్వహించి ఇటువంటి మంచి కార్యక్రమములు చేస్తు ప్రోత్సాహిస్తున్నా వారికి అభినందనలు తెలిపారు. నేటి బాలలే.. రేపటి భావి భారత పౌరులని, ఇటువంటి మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు రైటింగ్ పాడ్స్, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకములు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# భక్తుల మన్ననలు పొందిన చక్రికాశ్రీ చౌదరి



**కావలిపెన్ పవర్ ఫిబ్రవరి 27 :** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు ఏర్పాటుచేసిన భరతనాట్యం తనకున్న ప్రావీణ్యతను ప్రదర్శించి భక్తుల మన్ననలను పొందిన చక్రికా చౌదరిని ఎంతగానో అభినందించారు. భరతనాట్యం ఐదు సంవత్సరాల నుండి తన నైపుణ్యతతో ఎంతో మందిని ఆకట్టుకుని ఎన్నో ప్రశంస పత్రాలను మెమొంటోలను అందుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యుల చేత అందుకోవడం జరిగింది. తను చదువుతున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుక వచ్చిన చిన్నారిని పలువురు అభినందించారు. రాబోవు రోజులలో ఈ చిన్నారి ఇంకా ఎంతో ఉన్నత స్థితిలో ఉండాని మేధావులు కోరారు.

## శ్రీ చైతన్య, ఐటిఐ కాలేజీ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**ఉదయగిరి పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలలో గురువారం ఉదయగిరికి చెందిన శ్రీ చైతన్య, ఐటిఐ కళాశాల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాహె పీర్ ఎండి డిఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షా సమయంలో ఒత్తిడిని ఏవిధంగా అధిగమించాలో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాములు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు ఫాతిమా, జాన్ మన్సూర్ రోజ్దార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్తగా టి దుకాణంలోఎమ్మెల్యే తాటిపర్తి



**ఆర్‌సి ఇన్‌చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** నిత్యం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తి ప్రశ్నిస్తు బిజిగా ఉండే ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ బుదవారం పట్టణంలో యువతతొ,ప్రజలతో మమేకమై సరదాగా గడిపారు. ఉదయం బృందావన గ్రౌండ్‌లో యువకులతో క్రికేట్ ఆడిన ఆయన పట్టణంలో మేజర్ పంచాయితి అడ్డాగా పేరున్న ఖాసింపీరా టీ స్టాల్ వద్ద, ప్రజల మద్య టీ త్రాగుతు సరదా సంబాషనలు చేసారు. ప్రతిఒక్కరిని పేరుతో పలకరిస్తు రండి భాయ్ చాయ్ త్రాగుదామంటు పలకరించడం,అందరిని ఆకట్టుకుంది. ఎన్నికలవేళ ఓట్లకోసం టీకోట్లవద్ద టేక్ కెమెరా స్టిల్ ప్లీజ్, యాక్షన్ అంటు ఫోటోలు దిగే నాయకులను చూసిన ప్రజలు అందరితో స్నేహంగా సామాన్యుడిలా టీ త్రాగుతు పట్టణ ప్రజలతో, నాయకులతో ముచ్చటించడంపై చర్చించుకున్నారు. ఎమ్మేల్యె టీ కోట్టుకాడ ఉన్నారని తెలిసి ఆయనతో సెల్ఫిలు దిగేందుకు పోటిపడటం చర్చాంశనీయంగా మారింది. ప్రజలతో సత్ససంభాంధాలు ఉండి నేను మీ వాడినే అనే నాయకుడు ప్రజల మధ్యకు వస్తే ఆదరణ తగ్గదనేది వాస్తవం.

## రైతులు ఫార్మర్ ఐడెంటిఫికేషన్ చేయించుకోవాలి



**బెస్తవారిపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** మండలంలోని రైతులు ప్రతి ఒక్కరు విధిగా ఫార్మర్ ఐడెంటిఫికేషన్ చేయించుకోవాలని బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ రైతులకు తెలిపారు. గురువారం మండలంలోని నారు అని పల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ మాట్లాడుతూ పంట నమోదు చేపించుకున్న రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బంది దగ్గర ఈ–కెవైసి చేపించుకోవాలి అని తెలియ జేసారు. ప్రతి రైతు వారికి సంబంధించిన రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు తమ యొక్క వివరాలను నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి రైతుకు ఒక యూనిక్ ఐడి కేటాయించ పడుతుందని ఈ ఐడి ద్వారానే భవిష్యత్తులో పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ మొదలగు పథకాలకు ప్రామాణికం చేయబడుతుంది. కావున ప్రతి రైతు ఏపీఎఫ్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియ జేశారు. కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణ అధికారి శేషగిరి మాట్లాడుతూ ఉద్యాన యాంత్రీకరణ పథకం కింద తైవాన్ స్ప్రేయర్లు 50% క్రింద 5 ఎకరాలు లోపల ఉన్న రైతులకు లక్ష రూపాయలు మించకుండా రాయితీ ఉందని ఉద్యాన విస్తరణ అధికారి తెలియటం జరిగింది. పండ్ల తోటలు అనగా కొత్తగా మొక్కలు నాటుకున్న వారికి మరియు హైబ్రిడ్ కూరగాయలు నాటుకున్న వారికి రాయితీ ఉందని తెలియజేయడం జరిగింది.వ్యక్తిగత నీటి కుంటలు, ప్యాక్ హౌసులు కోత అనంతరం యాజమాన్య పద్ధతులు క్రింద 50 శాతం రాయితిలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బేబీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### పొదిలి నిర్మామహేశ్వర స్వామిని

## దర్శించుకున్న బెల్లంకొండ విజయ లక్ష్మి



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** పొదిలి పట్టణంలోని పార్వతీ సమేత నిర్మ మహేశ్వర స్వామినీ గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి దర్శించుకున్నారు నిర్మా మహేశ్వర ఆలయ రథోత్సవ సంద ర్భంగా ఆమె స్వామి వారిని దర్శించు కున్నారు అలాగే ప్రకాశం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏఆర్ దామోదర్‌తో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం బిజెపి ఆధ్వర్యంలో రథోత్సవానికి విచ్చేసే భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మితో పాటు బిజెపి మార్కాపురం ఇన్చార్జి పివి కృష్ణారావు, పొదిలి మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పొదిలి పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి, పువ్వాడ నారాయణ, షేక్ బాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా నిర్వహించాలి

### - డిఎంహెచ్‌ఓ టి.వెంకటేశ్వర్లు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఫిబ్రవరి 27 :** జిల్లాలోని యన్.సి.డి., సిడి 3.ఓ కార్యక్రమ క్రింద రోజుకు 25 నుంచి 30 కుటుంబలు లేదా 60 మందికి (అనగ 18 సంవత్సరాలు పైబడిన) రెండు బృందాలు కలిపి కాన్సర్ స్రినింగ్ పరీక్షలను నోటి కాన్సర్, రొమ్ము కాన్సర్, గర్భశయ ముఖద్వారా కాన్సర్‌నకు స్క్రీనింగ్ పరీక్షలను నిరవహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఛాంబర్‌లో ప్రోగ్రాం అధికారులకు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు జూమ్ కాంఫరెన్సెస్ డిఎంహెచ్ఓ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖాధికారు డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధిక రక్తపోటు, మధుమేహ పరీక్షలు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ఏ.యన్.యమ్., యం.యల్.హెచ్.పి. పరీక్ష చేసిన కాన్సర్ అనుమానితుల కేసులను వైద్యాధికారికి రెఫర్ చేయాలని వైద్యాధికారి ఆ కేసులను జి.జి.హెచ్‌లో ఏర్పాటు చేసిన ప్రివెంటివ్ ఆంకాలజి యూనిట్ రూమ్ నెంబర్ 222 కి రెఫర్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన యాన్.యాప్.ఎస్. నిర్దేశించిన నిబంధనల ప్రకారం జనాభాలో 26 శాతం మధుమేహంతో బాధపడుచున్న వారిని 30శాతం అధిక రక్తపోటు బాధపడుతున్న వారిని గుర్తించి వారికీ సత్వర వైద్య సేవలను అందించి సత్వరమే యాప్ నందు నమోదు చేయవలసినదిగా ఆదేశించారు. యాన్.సి.డి., సి.డి. 3.ఓ కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను విధిగా సాధించాలని అలా సాధించని వైద్యాధికారులు, సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగీరధి యన్.సి.డి., సి.డి. నోడల్ అధికారి డాక్టర్ వాణిశ్రీ డి.పి.యమ.ఓ, విక్టర్ కుమార్ ఎపిడెమియాలోజిస్ట్, చల్ల ప్రభాకర్ రెడ్డి జిల్లా డేటా మేనేజర్ పాల్గొన్నారు.

## కె.వి.వి.ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిట్స్ విజయవంతం




(3వ పేజీ తరువాయి) డా.జి.మాలిని, డా.ఈ.వెంకటేష్, డా.ఎం.వి. లక్ష్మీనారా యణమ్మ, డా.అనూషారెడ్డి, వ్యవహరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డా.బెజవాడ. రవికుమార్ మాట్లాడుతూ సైన్స్ దినోత్సవ పోటీల నిర్వహణ విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించడానికే అన్నారు. జేవీవీ సభ్యులు గాయకులు ఎస్.రామచంద్రయ్య, ఎస్.రమణయ్య జనవిజ్ఞాన వేదిక సందేశాత్మక గీతాలను ఆలపించి ఉత్సాహాన్ని కలిగించారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులు రెడ్ క్రాస్ యొక్క రక్త నిధిని సందర్శించి, రెడ్ క్రాస్ ఆశయాలను తెలుసుకోవడం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి జాతీయ సైన్స్ దినోత్సవం విచిత్ర వేషధారణ పోటీతో ప్రారంభమౌతుందని కావలి పట్టణ ప్రజలు ఉపాధ్యాయులు, విద్యార్థులు మేధావులు, విద్యావేత్తలు ఉద్యోగులు, పెన్షనర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని సైన్స్ దినోత్సవం సమావేశంలో ఈ వారోత్సవ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని జనవిజ్ఞానవేదిక కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక పట్టణాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి, టి.సుబ్బరామశర్మ, రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ బి.హరనారపరెడ్డి, జాయింట్ సెక్రటరి సి.శారద, ఎస్.కె ఖాదర్ భాషా, ప్రసాదరావు, సి. కల్లయ్య, కందికట్టు.నారాయణ,కె. జాన్ తదితర పాల్గొన్నారు.

## అంబవరం, వెల్లుపల్లిలలో పొలం పిలుస్తోంది

### మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** గిద్దలూరు మండలం అంబవరం, వెల్లుపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "ఫార్మర్ రిజిస్ట్రీ" వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము "ఫార్మర్ రిజిస్ట్రీ" కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించటం జరుగుతుందని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన , పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారని. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించారని పేర్కొన్నారు భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు అర్హులన్నారు. రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసు బుక్, చరవాణి నంబర్ పీఎం కిసాన్ చెల్లింపులు అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మ సేద్యంపై రాయితీ, పంట రుణాలు పెట్టుబడి సాయం మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీలోపు మండలంలోని అందరూ నమోదు చేసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి పి. విష్ణు ప్రియ మాట్లాడుతూ "ఫార్మర్ చాట్" అప్లికేషన్ కొత్తగా రావడం జరిగిందని, ఈ అప్లికేషన్ ద్వారా వాతావరణంలో మార్పులు, పంటల మార్కెట్ ధరలు, చీడ పీడలు, వాటి నివారణ చర్యలు తెలుసుకోవచ్చని రైతులకు వివరించారు.

## పొదిలిలో అన్నదానాన్ని ఏర్పాటు చేసిన కుద్దూస్



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** పొదిలి పట్టణంలో గురువారం జరిగిన నిర్మామహేశ్వర స్వామి రథోత్సవ సందర్భంగా భక్తులకు తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ముళ్ళ కుద్దూస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ నాయకులు ముల్లా ఖయ్యూం, పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత

### జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దామోదర్




**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ చెప్పారు గురువారం ఆయన పొదిలి పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ జరిపారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. అలాగే అవసరమైన సలహాలు



సూచనలు సిబ్బందికి అందజేశారు అలాగే మహిళా సహాయక కేంద్రం నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసులకు సంబంధించిన దర్యాప్తులను వేగవంతం చేయాలని పోలీసు ఎస్పి దామోదర్ ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధసక్తులు చూపించాలని, ఆయా సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని ఎస్పి దామోదర్ కోరారు. అనంతరం పొదిలి పట్టణంలోని నిర్మ మహేశ్వర స్వామి ఆలయ రథోత్సవ వేడుకలను పరిశీలించారు. ముఖ్యంగా రథోత్సవ వేడుకలు బందోబస్తు చర్యలను ఎస్పి దామోదర్ ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన సూచనలు సలహాలు అందించారు. అలాగే నిర్మ మహేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి నారాయణరెడ్డి ఆలయ విశిష్టత గురించి ఎస్పి దామోదర్‌కు వివరించారు ఎస్‌పి దామోదర్ వెంట దర్శి డిఎస్పి, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్ సుడిగాలి పర్యటన





**పుల్లలచెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** పుల్లల చెరువు మండలంలోని పలు గ్రామాలలో కలెక్టర్ సుడ గాలి పర్యటన చేశారు. పుల్లల చెరువు తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రీసర్వే, మ్యుటేషన్ల తీరును ఆన్లైన్లో పరిశీలించారు. అదే మండలంలోని పిడికిటి వారి పల్లెలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఫారం పాండ్ ను పరిశీలించారు. చాపల మడుగు గ్రామంలో పి–4 సర్వేను, ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును పరిశీలించి పారిశుధ్య నిర్వహణ,తాగునీటి సరఫరా పై ప్రజలతో మాట్లాడారు. ఈ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీని కోసం ముందస్తుగా రైతులకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. చెన్నంపల్లి హ్యాబిటేషన్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తేకపోవటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా దీనిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి తనకు నివేదిక పంపాలని ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టకుండా కట్టుకథలు చెబుతూ కాలక్షేపం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు.కేవలం సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా మండల స్థాయి అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆమె స్పష్టం చేశారు.వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని బట్టి డీప్ బోర్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ట్యాంకర్ల ద్వారా సరఫరాలో సహేతుకత ఉండాలని చెప్పారు. ఈ నీటి సరఫరాలో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. తాగునీటి నాణ్యత నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని, క్లోరినేషన్ తో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. తమకు తాగునీళ్లు లేవని ప్రజలు ఫిర్యాదు, ఆందోళన చేసే పరిస్థితి తలెత్తితే ఆయా గ్రామాల ఆర్ డబ్ల్యుఎస్ ఏఈలతో పాటు ఎం.పి.డి.ఓ.ల పైనా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి సమస్యల పైనా స్థానిక ప్రజలతో అధికారులు మాట్లాడా లని ఆమె దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసు కుంటున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్నిచోట్ల ఆయా కేంద్రాలను పది రోజుల్లోగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. పి–4 సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. మొక్కుబడిగా కాకుండా ఈ సర్వే ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఫారం పాండ్స్, అదేవిధంగా ఇంకుడుగుంతల ప్రాధాన్యాన్ని కూడా రైతులకు, ప్రజలకు వివరించి వీటిని నిర్మించుకునేలా చర్యలు తీసు కోవాలని ఆమె ఆదేశించారు. ఫారం పాండ్స్ నిర్మా ణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించ కుండా కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. గ్రామంలో తాగునీటి సరఫరాపై స్థానికులతో ఆమె మాట్లాడారు. మంచినీటిని సరఫరా చేస్తున్న తీరు, వాటి నాణ్యత పరీక్షలపై ఆరా తీశారు. ఈ కార్యక్ర మంలో సబ్ కలెక్టర్ త్రివినాద్, డ్వామా పి డి జోసఫ్ కుమార్, జడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.ఈ. బాల శంకరరావు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, డివిజను, మండల అధికారులు పాల్గొన్నారు.

# కట్టుకధలు చెప్పి కాలక్షేపం చేస్తే ఊరుకునేది లేదు

### - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టకుండా కట్టుకథలు చెబుతూ కాలక్షేపం చేస్తామంటే చూస్తూ ఊరుకోనేది లేదని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. కేవలం సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా మండల స్థాయి అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆమె స్పష్టం చేశారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాద్‌తో కలిసి ఆమె ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలు శాఖల మండల స్థాయి అధికారులతో ఎర్రగొండపాలెం లోని ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని బట్టి డీప్ బోర్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా లో సహేతుకత ఉండాలని చెప్పారు. ఈ నీటి సరఫరా లో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. తాగునీటి నాణ్యత నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని, క్లోరినేషన్ తో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. తమకు తాగునీళ్లు లేవని ప్రజలు ఫిర్యాదు, ఆందోళన చేసే పరిస్థితి తలెత్తితే ఆయా మండలాల ఆర్ .డబ్ల్యు .ఎస్. ఏ.ఈ. లతో పాటు ఎం.పి.డి.ఓ.ల పైనా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి సమస్యల పైనా స్థానిక ప్రజలతో అధికారులు మాట్లాడాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ అన్నారు. అన్నిచోట్ల ఆయా కేంద్రాలను పది రోజుల్లోగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పి–44 సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు . మొక్కుబడిగా కాకుండా ఈ సర్వే ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఫారం పాండ్స్, అదేవిధంగా ఇంకుడుగుంతల ప్రాధాన్యాన్ని కూడా రైతులకు, ప్రజలకు వివరించి వీటిని నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఫారం పాండ్స్ నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించ కుండా కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ విషయంలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, ఆధార్ కార్డు లేని బాలలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను మంజూరు చేసేలా తీసుకోవలసిన చర్యలను కూడా వేగవంతం చేయాలని చెప్పారు.

దీనికి ముందుగా ఎర్రగొండపాలెంలోని రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఈ ప్లాంట్ సామర్థ్యము, క్లోరినేషన్ చేస్తున్న విధానాన్ని



అధికారులు ఆమెకు వివరించారు. యర్రగొండపాలెం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవటం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయని, భూగర్భ నీటిమట్టం కూడా పెరుగుతుందని చెప్పారు. అందుకే వీటి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత అవసరం అన్నారు. ఇదే గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సరఫరా పై స్థానికులతో ఆమె చర్చించారు. మంచినీటిని సరఫరా చేస్తున్న తీరు, వాటి నాణ్యత పరీక్షలపై ఆరా తీశారు. మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం, క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, జడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటనాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.ఈ.బాల శంకరరావు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, డివిజను, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.